# Italian of the East! ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్

*Yoganand Saripalli*

తెలుగు పుత్రులమే! మేము తెలుగు పుత్రులమే!

తాండవించే నిటాల నేత్రులమే!మేము!

తొడగొట్టే తెలుగు పుత్రులమే
తెలుగు పడుచులమే! మేము తెలుగు పడుచులమే!

వర్తించే వహ్ని కణికలమే! అపర చండీ దుర్గలమే!

అందానికి అందమైన తెలుగు పడుచులమే!

"మా తెలుగు తల్లికి మల్లెపూదండ" నీ

"దేశభాషలందు తెలుగు లెస్స" నీ
"చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడ!,

సై అంటూ తొడగొట్టు తెగువోడ!"
అంటూ గర్వించే తెలుగు వారమే!
మేము తెలుగు వారమే!

పలికితే మా పెదవుల పల్లవిస్తాయి తేనియలు!

స్మరిస్తే స్ఫురిస్తాయి మహెూత్తర భావాలు!

పొంగుపొంగి పొరలుతాయి కావ్యాలు,

పద్యాలు, పాటలు, అవధానాలు, నాటకాలు, వ్యాసాలు!

అహెూ! తెలుగు అందాలు
మా మాటలే పాటలు, పాటలే మాటలు!

రుద్రమ శౌర్యం,అల్లూరి వీర్యం,

టంగుటూరి ధైర్యం,శ్రీరాముల స్థైర్యం-

స్వాతంత్ర్య నవోదయం

నరసింహ రావు చాతుర్యం-నవ ఆర్థిక కౌశలం,

ఎందరెందరో మహానుభావులకు వారసులం!

తెలుగు భాషా లాలసులం!

సాఫ్ట్ వేర్ లొ మేము, సినీ రంగం లో మేము,

సైన్సు లో మేము, కళలలో మేము,
ఆంధ్ర లో, భారత్ లో, విశ్వమంతా మేమే!

తెలుగు వెలుగు వారము
వెలుగు తెలుగు వారము!
వెలుగు వెలిగాం, వెలిగి ఎదిగాం

ఎదిగి సవినయంగా ఒదిగాం!

అయినా ఏమిటో మరి!
మా తెలుగునాడు లో,
మా భాగ్యనగరం లో,
మా రాజధాని లో-
విమానాశ్రయం ప్రారంభించేది "ఇటాలియన్"!

దానికి పేరు ఆ "ఇటాలియన్" భర్త దే!

తెలుగు-తెలంగాణ విదారణ రణగొణలు

నిర్ణయించేదీ" ఇటాలియన్"!
మా రేడు రెడ్డి రేడు కూడా
ఆ "ఇటాలియన్" దాసుడే!

అరె!
అందుకే అన్నారేమో!
తెలుగంటే "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని!

Post your comments on this article